
# విజయం
అక్షర సమరానికి నాంది..

ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం

పేజీలు : 08

మంగళవారం /జులై 04 / 2023



➢ వివరాలు 06లో..

# బీఆర్ఎస్‌ను బొంద పెడుతాం..

## మాకొద్దు ఈ హిట్లర్ ప్రభుత్వం..

- మా వేదికలు అలాంటివి కావు
- కాంగ్రెస్‌లో స్వేచ్ఛ, స్వతంత్రాలు ఎక్కువ
- వచ్చే ఎన్నికల్లో ఖమ్మంలో 10 సీట్లు కాదు రాష్ట్రంలో 100 సీట్లు గెలుస్తాం
- బహిరంగ సభకు పెద్ద ఎత్తున ప్రజలు హాజరయ్యారు
- తట్టుకోలేకే అనేక విమర్శలు చేస్తున్నారు
- విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ నేత పొంగులేటి శ్రీనివాస రెడ్డి



(ఖమ్మం ప్రతినిధి–విజయం న్యూస్):

భయంతో కూడిన హిట్లర్ లాంటి వేదికలు తమవి కావని, ప్రజలు హిట్లర్ పాలించే ప్రభుత్వాలు కోరుకోవడం లేదని.. కాంగ్రెస్ లో స్వేచ్ఛ, స్వతంత్రాలు ఎక్కువని ఖమ్మం మాజీ ఎంపీ, కాంగ్రెస్ నేత పొంగులేటి శ్రీనివాస రెడ్డి అభిప్రాయ పడ్డారు. సోమవారం ఎస్ఆర్ కన్వెన్షన్ హాల్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ..బహిరంగ సభకు భారీగా తరలివచ్చిన కాంగ్రెస్ శ్రేణులకు, నాయకులకు, తన అభిమానులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఎన్నో అడ్డంకులు సృష్టించారని, అడుగడుగున తనిఖీలు చేశారని, పోలీసుల వలయం వేశారని, అయినప్పటికి అభిమానులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో వచ్చి సభను సక్సెస్ చేశారని, వారందరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. వచ్చే ఎన్నికల్లో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 10కి 10 కాదు రాష్ట్రవ్యాప్తంగా 100 సీట్లు గెలిచి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామని, బీఆర్ఎస్ ను బొంద పెడుతామని ధీమా వ్యక్తం చేశారు. తాను ఇంతకాలం పదవులు లేకున్నా ప్రజల్లోనే ఉన్నానని, అనేక సమావేశాలు ఏర్పాటు చేసి వారి కష్టసుఖాల్లో పాలు పంచుకున్నాని తెలిపారు. అనేక మంది అభిప్రాయాలు తీసుకున్నాకే కాంగ్రెస్ లో చేరానని చెప్పారు. తాను జనంలోనే ఉన్నా కాబట్టి తనకు రిటర్న్ గిఫ్ట్‌గా అంతమంది వచ్చి సభను విజయవంతం చేశారన్నారు. ఉమ్మడి జిల్లా నాయకులంతా కలిసి పనిచేశారని,

➢ వివరాలు 02లో..

# పాదయాత్ర "బంధం"

- క్షేత్రస్థాయి సిబ్బందితో భట్టి ఆత్మీయ సమావేశం
- సత్కరించి, సహపంక్తి భోజనం చేసిన సీఎల్పీ నేత భట్టి
- పాదయాత్రను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు: భట్టి

(ఖమ్మం ప్రతినిధి–విజయం న్యూస్) పీపుల్స్ మార్చ్ పాదయాత్రలో క్రియాశీలకంగా క్షేత్రస్థాయిలో పాల్గొన్న సిబ్బందితో సోమవారం సీఎల్పీ నేత భట్టి విక్రమార్క ఆత్మీయ సమావేశం నిర్వహించి వారితో సహపంక్తి భోజనం చేశారు. సామాన్యుడిగా పాదయాత్ర నిర్వహించిన భట్టి విక్రమార్క పీపుల్స్ మార్చ్‌లో టెంటు వేసిన శ్రామికులు, చక్కటి భోజనం అందించిన వంట మనుషులు, వాహనాల డ్రైవర్లు, బౌన్సర్లు, వ్యక్తిగత సిబ్బంది, కళాకారులు, డీజే సిస్టం ఆపరేటర్స్, పాటు నడిచిన పాదయాత్రికులు, పాదయాత్ర క్యాంపు నిర్వహకులు ఇలా అనేక కీలక బాధ్యతలు నిర్వహించిన ప్రతి ఒక్కరిని ఆత్మీయంగా పలకరించి వారికి భట్టి

# అసలైన రిస్తేదార్ కాంగ్రెసే

- వాస్తవాలు వక్రీకరించి మాయ,మోసపు మాటలు చెబితే ప్రజలే బుద్ధి చెబుతారు
- నల్ల చట్టాలపై పార్లమెంట్ లోపల, బయట పోరాడిన పార్టీ బీఆర్ఎస్
- అబద్ధాలు మాట్లాడితే కాంగ్రెసును చరిత్ర క్షమించదు.
- విలేకరుల సమావేశంలో రాహుల్ గాంధీ వ్యాఖ్యలపై ఎంపీ నామ ఫైర్



➢ వివరాలు 02లో..

ఖమ్మం ప్రతినిధి, జూలై 03(విజయం న్యూస్):

బీఆర్ఎస్ రిస్తేదార్ కాదు అనలైన రిస్తేదార్ కాంగ్రెస్ పార్టీనే అని బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నాయకులు, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు ఫైర్ అయ్యారు. సోమవారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎంపీ నామ నాగేశ్వరరావు ఖమ్మం సభలో రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. వాస్తవాలు వక్రీకరించి, రాజకీయ లబ్ధి కోసం మాయ మోనపు మాటలు చెప్పే వారికి రానున్న ఎన్నికల్లో ఖమ్మం జిల్లా ప్రజలు తప్పని సరిగా బుద్ధి చెప్పడం ఖాయమని అన్నారు.

# నిర్బంధాల నడుమా ఉప్పొంగిన ప్రజాభిమానం



- ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు
- నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావేద్

(ఖమ్మం ప్రతినిధి–విజయం న్యూస్)

ప్రభుత్వం ఎన్ని నిర్బంధాలు ప్రయోగించిన ప్రజాభిమానం ఒక ఉప్పెనల ఉప్పొంగిందని నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావేద్ ఆనందం వ్యక్తం చేశారు. సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క పాదయాత్ర మొదలు ముగింపులో భాగంగా నిర్వహించిన తెలంగాణ జన గర్జన సభను విజయవంతం చేసిన అశేష జనవాహినితో మీడియా మిత్రులకు కృతజ్ఞతలు తెలిపారు.

➢ వివరాలు 06లో..

# బీఆర్ఎస్‌ను బొంద పెడుతాం

**మొదటి పేజీ తరువాయి..**

వివిధ రాష్ట్రాలనుంచి సీఎంల ను రప్పించుకుని గతంలో ఇక్కడ జరిగిన బీఆర్ఎస్ సభకు..ఇప్పుడు జరిగిన పొంగులేటి సభకు తేడా గమనించాలన్నారు. అడుగడుగున అడ్డంకులు సృష్టించిన ప్రజలు గుండె నిండ ప్రేమతో బహిరంగ సభకు తరలివచ్చారన్నారు. రాష్ట్రంలో దొరగారి పాలన, నైజాం రాజు పరిపాలన కొనసాగుతుందన్నారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడాల్సిన వారే దొరగారి గడికి సలామ్ కొడుతున్నారని ఆరోపించారు. ఆర్టీఏ అధికారులు, పోలీసులు మంత్రి పువ్వాడ అజయ్ కు సలామ్ కొట్టి, ఆయన వద్ద మార్కులు కొట్టుకునేందుకు ఏసీపీలు పోటీ పడుతున్నారని అన్నారు. బహిరంగ సభకు ఆర్టీసీ బస్సులు ఇవ్వమంటే ఇవ్వరు, ప్రైవేట్ బస్సులను ఇవ్వమంటే ఇవ్వరు, లారీలను వదలరు, ప్రైవేట్ బస్సులను రానీవ్వరు, అడుగడుగున పోలీసుల తనిఖీలు, ఆటోలను నివారించే ప్రయత్నం ఇదంతా పోలీసులకు, ఆర్టీఏ అధికారులు ఆ రోజే తీరిందా. మిగిలిన రోజులు ఏం చేస్తున్నారు. కావాలనే గులాబీ పార్టీకి గులాంగిరి చేస్తున్నారని ఆరోపించారు. మీకు చేతనైతే ప్రజలు ఇచ్చే జీతాలతో బ్రతికే ఉద్యోగాలకు రాజీనామా చేసి గులాబీ జెండాను మీద వేసుకుని తిరగాలని ఆరోపించారు. అనేక ఇబ్బందులు సృష్టించారు.. అయినా.. సభకు జనాన్ని రాకుండా అధికార పార్టీ నాయకులు అనేక ఇబ్బందులు సృష్టించారని, ఎక్కడికక్కడ చెక్ పోస్టులు ఏర్పాటు చేసి అడ్డుకున్నారని తెలిపారు. అయినా పార్టీ మీద, తన మీద ఉన్న ప్రేమతో లక్షలాది ప్రజలు హాజరయ్యారని చెప్పారు. తన కూతురి వివాహ రిసెప్షన్ కోసం సాగర్ కాల్వ బ్రిడ్జి మీద ఏర్పాటు చేసి వంతెనను తీసేయాలని అధికారులు ఆదేశాలు జారీ చేస్తే.. హైకోర్టుకు వెళ్లి స్టే తెచ్చుకున్నామని పేర్కొన్నారు. కష్టాల్లో ఉన్న ఆర్టీసీ ని ఆదుకుందామని మేము భావించి బస్సులు అడిగితే ముందు ఇస్తామని తరువాత ఇవ్వడం కుదరదని చెప్పడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. అయినా ప్రజలు వివిధ రూపాల్లో సభకు వస్తుంటే అడ్డుకోవడం వారి దిగజారుడుతనానికి నిదర్శమన్నారు. బీఆర్ఎస్ సభలు పెడితే అధికార యంత్రాంగాన్ని మొత్తం ఉపయోగించుకుంటుందని, తాము సభలు పెడితే కనీస సౌకర్యాలు కల్పించలేదని ఆరోపించారు.



## అగ్రనేతకు రక్షణేది

తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ అగ్రనేత సోనియాగాంధీ తనయుడు రాహుల్ గాంధీ తెలంగాణకు వస్తే రాష్ట్ర ప్రభుత్వం అద్భుతమైన మర్యాదనిచ్చిందన్నారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ రాకతో సభలో జోష్ పెరిగిందని, భారీకేడ్లు తోసుకుంటూ వచ్చి యువకులు రాహుల్ గాంధీ స్పీచ్ విన్నారని తెలిపారు. జాతీయ పార్టీ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ వస్తుంటే పోలీసులు సభ వద్ద ఉండకుండా చెక్ పోస్టులు ఏర్పాటు చేసి అక్కడ కాపలాగా ఉన్నారని ఫైర్ అయ్యారు. తెలంగాణ ఇచ్చిన సోనియాగాంధీ కుమారుడు రాహుల్ గాంధీ సభకు వస్తుంటే ముఖ్యమంత్రి, డీజీపీ, సీపీ ఇచ్చే మర్యాద ఇదేనా అంటూ దుయ్యబట్టారు. అగ్రనేతకు జడ్ ప్లస్ సెక్యూరిటీ ఉన్నప్పటికి హెలికాప్టర్ దిగే స్థలం వద్ద పోలీసుల బందోబస్తు లేకపోవడం దారుణమని అన్నారు. రాహుల్ గాంధీని చూసేందుకు ప్రజలందరు, అభిమానులందరు బారీకేట్లను తొలగించుకుని హెలికాప్టర్ వద్దకు దూసుకుని వచ్చారని, తద్వారా రాహుల్ గాంధీ మరింత జోష్ లోకి వెళ్లారని అన్నారు. కానీ రాహుల్ గాంధీకి ఎదైన జరగరానికి జరిగితే పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. సభ సక్సెస్ అయిందని అన్ని పత్రికలు, చానళ్లలో పేర్కొంటే.. అధికార పత్రిక, ఛానల్ మాత్రం కరపత్రంలా మారి కల్పిత కథలతో వారికి అనుకూలంగా డబ్బా కొట్టుకుందన్నారు.

## మంత్రి హరీష్ రావు మరో షిండే

## అవతారం ఎత్తడం ఖాయం

అధికార పార్టీలో తనకు సరైన గౌరవం లభించడం లేదని ఓ మంత్రి షిండే అవతారం ఎత్తుదామని ప్రయత్నించడం కాదా మంత్రి హరీష్ రావును చూసిస్తూ ఆరోపించారు. సీఎం కేసీఆర్ కు తన అల్లుడు హరీష్ రావు తనకు, తన కొడుకు కేటీఆర్ కు అడ్డుగా ఉంటాడనే ఆలోచనతో మంత్రి పదవి ఇవ్వకుండా ఏడాదిన్నర సమయం పెండింగ్ లో పెట్టారని, ఆసమయంలో మంత్రి హరీష్ రావును చూస్తే జాలేసిందన్నారు. ఆ సమయంలో హరీష్ రావు మరో షిండేగా మారాలని అనుకున్నాడని, కానీ తొందరగా మెల్కోన్న కేసీఆర్ ఆయనకు మంత్రి పదవి ఇచ్చి కుర్చోబెట్టాడని, అదే మంత్రి పదవి ఇవ్వకపోతే మరో తెలంగాణలో ఎన్టీఆర్ కథ రిపిట్ అయ్యేదని ఆరోపించారు. మాజీ మంత్రి ఈటెల రాజేందర్ ను కూడా అలాగే బయటకు వెళ్లగొట్టారని ఆరోపించారు. నా పట్ల తీవ్ర అన్యాయం చేసి, అవమానించి, ఆహేళన చేశారని, అయినప్పటికి పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడిన నేను తొందరగా నిర్ణయం తీసుకోలేదన్నారు. మరో మంత్రి కేటీఆర్ ఇక్కడ చెల్లని రూపాయి అక్కడ చెల్లుతుందా..? అని మాపై విమ్మర్శలు చేశారని, మీతో నేను నడిచినప్పుడు అమెరికా ఢాలర్ అయ్యిందని, మీ నుంచి పక్కకు రాగానే చిల్లు పడిన చిల్లిగవ్వగా మారిందా..? అని పశ్నించారు. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో పింఛన్ పెంచాలని మంత్రులు డిమాండ్ చేస్తున్నారని వారి సలహాలు తీసుకునే స్థాయిలో కాంగ్రెస్ పార్టీ లేదని అభిప్రాయపడ్డారు. అక్కడ ఉన్న పరిస్థితులకు అనుగుణంగా రానున్న కాలంలో తగిన నిర్ణయాలు తీసుకుంటామని వెల్లడించారు. కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో అవినీతి జరిగిందని తాము చెప్పడం లేదని, కాగ్ నివేదికలోనే ఈ విషయం వెల్లడించందని తెలిపారు. సభకు జనాలు రాలేదని బీఆర్ఎస్ మంత్రులు ప్రెస్ మీట్లు పెట్టి మరీ చెబుతున్నారని, వారికి కామెర్లు వస్తే తామేమి చేస్తామని సెటైర్ వేశారు. జనాలు కనపడకపోతే 'కంటివెలుగు' అద్దాలు ధరించి చూడాలని హితవు పలికారు. ఈ విలేకరుల సమావేశంలో కోరం కనకయ్య, పాయం వెంకటేశ్వర్లు, మద్దినేని బేబీ స్వర్ణ కుమారి, మువ్వా విజయ బాబు, తుళ్ళూరి బ్రహ్మయ్య, బొర్రా రాజశేఖర్, డాక్టర్ రాజా రమేష్, ఎన్నారై ఝాన్సీ రెడ్డి, జారె ఆది నారాయణ, కొండూరు సుధాకర్, వూకంటి గోపాల్ రావు, విజయ భాయి, సుతగాని జైపాల్, ముదిరెడ్డి నిరంజన్ రెడ్డి ఉన్నారు.

# అసలైన రిస్తేదార్ కాంగ్రెసే



**మొదటి పేజీ తరువాయి..**

ఖమ్మం సభలో రాహుల్ గాంధీ అవాస్తవాలుతో బీఆర్ఎస్ పై తప్పుడు వ్యాఖ్యలు చేసి, నోరు పారేసుకున్నారని అన్నారు. పార్లమెంట్లో జరిగిన దానిని వక్రీకరించి, రాహుల్ గాంధీ అబద్దాలు మాట్లాడడం ఎంతో బాధాకరమన్నారు. ఇలా మాట్లాడడం ఆయనకు అవసరమా అని అన్నారు. పార్లమెంట్ సాక్షిగా నల్ల రైతు చట్టాలను వ్యతిరేకిస్తూ బీఆర్ఎస్ పెద్ద ఎత్తున కేంద్రాన్ని నిలదీసి, పెద్ద ఎత్తున ఎండగట్టి ఉద్యమిస్తే బీజేపీకి మద్దతిచ్చిందని తప్పుడు వ్యాఖ్యలు చేయడం మంచిపద్ధతి కాదన్నారు. ఈ విషయమై పార్లమెంట్ సాక్షిగా పార్లమెంట్ లోపల, బయట బీఆర్ఎస్ చేసిన పోరాటం, ధర్నాలు యావత్ దేశ ప్రజలు కళ్ళారా చూశారని చెప్పారు. సాగు నల్ల చట్టాలపై బీ ఆర్ఎస్ ఆందోళన చేసిన సందర్భంలో రాహుల్ గాంధీ పార్లమెంట్లో లేరని ఇటువంటి వ్యక్తి ఉద్యమ పార్టీపై అవాకులు చవాకులు పేలితే సహించేది లేదని నామ స్పష్టం చేశారు. రైతు వ్యతిరేక చట్టాలను ఉపసంహరించుకునేలా ఉద్యమించాలని మా నాయకుడు కేసీఆర్ ఆదేశాలతో తీవ్రంగా వ్యతిరేకించడం జరిగిందని అన్నారు. దేశ చరిత్రలో ప్రధానిపైన, కేంద్ర మంత్రులపైనా ప్రివిలేజ్ మోషన్ ఇచ్చిన పార్టీ బీఆర్ఎస్ అన్నారు. కానీ రాహుల్ గాంధీ ఖమ్మం సభలో పచ్చి

అబద్దాలు చెప్పడం చాలా దారుణమన్నారు. సాగు నల్ల చట్టాలపై బీఆర్ఎస్ చేసిన పోరాటాన్ని వక్రీకరించి, తమకు అనుకూలంగా మల్చుకుని చెబుతే ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. ఎందుకంటే వాస్తవాలేమిటో ప్రజలు స్వయంగా చూశారని అన్నారు. అబద్దాలు చెప్పి నమ్మించాలని చూస్తే చైతన్యవంతులైన ఖమ్మం జిల్లా ప్రజలు సహించరని, రానున్న కాలంలో తగిన బుద్ధి చెబుతారని నామ ఫైర్ అయ్యారు. కాళేశ్వరంలో అవినీతి వ్యాఖ్యలపై కూడా నామ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. లక్షల ఎకరాలకు సాగునీరందిస్తున్న కాళేశ్వరంలో అవినీతి జరిగిందని ఆరోపణలు చేయడం ఎంతో బాధా కరమన్నారు. కాంగ్రెస్ ఎంపీలు రేవంత్ రెడ్డి, ఉత్తమ కుమార్ రెడ్డి ఈ విషయమై పార్లమెంట్లో ప్రశ్నించిన సందర్భంలో కేంద్ర మంత్రి అవినీతి జరగలేదని స్వయంగా సమాధానం చెప్పారని అన్నారు. సొంత నిధులతోనే తెలంగాణ కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించుకున్నదని, నిధులు, ఏజెన్సీల వివరాలతో సహా కేంద్ర మంత్రి వివరణ ఇచ్చినప్పుడు అవినీతి జరిగి ఉంటే ఎందుకు మాట్లాడలేదని నామ ప్రశ్నించారు. ప్రాజెక్టుకు అయ్యిందే రూ.80 వేల కోట్లు అయితే లక్ష కోట్ల అవినీతి ఎలా జరుగుతుందని నామ అన్నారు. కాళేశ్వరం నిర్మాణం ద్వారా తాగు, సాగు నీటి కష్టాలు తీరాయన్నారు. 2014 కంటే ముందు సాగు, తాగు నీరు, కరెంట్ కోసం విద్యుత్ సబ్ స్టేషన్ల వద్ద ధర్నాలు చేసిన దుస్థితి ఉండేదని అన్నారు. కానీ నేడు అందుకు భిన్నమైన పరిస్థితి ఉన్న సంగతి తెలిసిందేనన్నారు. అధికారంలోకి వస్తే రూ. 4వేల పెన్షన్ ఇస్తామంటున్నారు.. మరీ మీరు అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో ఎందుకు అంత పెన్సన్ ఇవ్వడం లేదని ప్రశ్నించారు. అక్కడో రకంగా, ఇక్కడో రకంగా మాట్లాడితే రానున్న కాలంలో ప్రజలు తగిన బుద్ధి చెప్పడం తథ్యమని నామ నాగేశ్వరరావు స్పష్టం చేశారు. ఇటువంటి మాయమోసపు మాటలు కాకుండా అభివృద్ధిలో బీఆర్ఎతో పోటీ పడితే మంచిదని నామ నాగేశ్వరరావు హితవు పలికారు.విలేకరుల సమావేశంలో పార్టీ పార్లమెంటరీ నేత కే. కేశవరావు, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవి చంద్ర ,ఎంపీలు పోతుగంటి రాములు, కొత్తా ప్రభాకర్ రెడ్డి,మన్నే శ్రీనివాసరెడ్డి, బీబీ పాటిల్, పసునూరి దయాకర్, మాజీ ఎమ్మెల్సీ, పార్టీ రాష్ట్ర నాయకులు ప్రొఫెసర్ శ్రీనివాస రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ సభను విజయవంతం చేసిన ప్రతీ ఒక్కరికీ కృతజ్ఞత

- నిర్బంధాలతో కాంగ్రెస్ కార్యకర్తలను ఆపలేరని మరోమారు రుజువు
- జనసంద్రంగా మారిన ఖమ్మం
- ఖమ్మం సభతో బి.ఆర్.ఎస్ కు బెటలు
- బీజేపీ సభలను కూడా ఇదే విధంగా అడ్డుకోవాలని అని బహిరంగ సవాల్
- గులాబీ ముళ్ళు గుచ్చుకున్న ప్రతీ కార్యకర్తను ఆదుకుంటాం

**(ఇల్లెందు-విజయం న్యూస్)**



మాజీ ఎమ్మెల్యే, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిషత్ చైర్మన్ కోరం కనకయ్య నేడు ఇల్లందు పట్టణంలో గల జెడ్పీ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కోరం కనకయ్య మాట్లాడుతూ.. నిన్న ఖమ్మంలో నిర్వహించిన తెలంగాణా జనగర్జన సభను అడ్డుకోవడానికి అధికార పార్టీ నేతలు జిల్లాలోని రోడ్డు రవాణా,పోలీస్, ఆర్టీఐ శాఖలతో పాటుగా ఉమ్మడి ఖమ్మం జిల్లాకు చెందిన వివిధ శాఖల అధికారులతో ప్రత్యేకంగా ప్రధాన రహదార్లపై చెక్ పోస్టులు ఏర్పాటు చేసి, వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగించినా,నిర్బంధాన్ని సైతం లెక్కచేయకుండా మారుమూల ప్రాంతాల నుంచి పెద్దయెత్తున స్వచ్ఛంధంగా తరలివచ్చి,జనగర్జన సభను విజయవంతం చేసిన ప్రతీ ఒక్కరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వారివెంట సర్పంచులు పాయం స్వాతి, కల్తీ పద్మ,తాటి చుక్కమ్మ, చాట్ల బాగ్యమ్మ,ఎంపీటీసీలు మండల రాము,పూనెం సురేందర్,పాయం కృష్ణప్రసాద్, తాటి యశోద, ఉప సర్పంచ్ తాటి రాంబాబు, మహిళా నాయకురాలు శారద,నాయకులు మడుగు సాంబమూర్తి,బోళ్ళ సూర్యం,చిల్లా శ్రీనివాస్,ముక్తి కృష్ణ, తాటి బిక్షం,సువర్ణపాక సత్యనారాయణ, ఊరుగొండ ధనుంజయ్,గుగ్లోత్ నాగార్జున,ఆముదాల ప్రసాద్, రావూరి సతీష్, శివరాత్రి ఎల్లయ్య,కుంటా రాజు, ప్రసన్న కుమార్ యాదవ్, పాయం ఆంజనేయులు,అజ్జూ భాయ్,తదితరులు పాల్గొన్నారు..




## అన్యాయం ఎక్కడుంటే హనుమంతు అక్కడే ఉంటాడు

### ధరణి అక్రమాలపై సహించేది లేదు

### వేల ఎకరాల పేదల భూములు మాయం

**(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)**

అన్యాయం ఎక్కడ జరిగితే హనుమంతరావు అక్కడే ఉంటాడని కాంగ్రెస్ సీనియర్ నాయకులు, రాజ్యసభ మాజీ సభ్యులు వి హనుమంతరావు అన్నారు. జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో సోమవారం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ దుర్గాప్రసాద్ అధ్యక్షతన నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ధరణి పేరుతో బిఆర్ఎస్ ప్రభుత్వం వేల ఎకరాల భూములను పెద్దలకు కట్టబెట్టారని ఆరోపించారు. ఆనాడు ఇందిరా గాంధీ ప్రధాని గా ఉన్నప్పుడు దున్నే వాడిదే భూమి అని వందల ఎకరాలు భూమి ని పేదలకు పంచి పెడితే నేడు బీఆర్ఎస్ ఆ భూములు లాక్కుంటుందని అన్నారు. కీసర ఔటర్ రింగ్ రోడ్డు పరిధిలో పేద రైతులకు జరుగుతున్న అన్యాయం పై పోరాటం చేస్తామని హెచ్చరించారు. కోర్టులో పెండింగ్ ఉన్న భూముల పై పాస్ పుస్తకాలు చేసే అధికారం ఎక్కడిది అని అన్నారు. కోర్టు లో విచారణ జరుగుతున్న భూములకు పాస్ పుస్తకాలు పుట్టించి దొరలకు పంచి పెడుతున్న బీఆర్ఎస్ పతనం అవ్వక తప్పదని ఆయన అన్నారు. ఔటర్ రింగ్ రోడ్డు పరిధిలో వందల ఎకరాల భముల్లో అక్రమ వెంచర్లకు అనుమతులు ఇస్తు పేదల పొట్ట కొడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇందిర గాంధీ పంచి పెట్టిన భూములు ను కాపాడాల్సిన బాధ్యత కాంగ్రెస్ పై ఉందని ఆ భూములను తిరిగి పేదలకు పంచి పెట్టాలని అన్నారు. లేదంటే కాంగ్రెస్ పోరాటం ఉదృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు హుస్సేన్, జడ్పీటీసీ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## సర్కారు బడి ఆణిముత్యం.. ట్రిపుల్ ఐటీకే ఎంపిక

**(కూసుమంచి-విజయంన్యూస్)**

కూసుమంచి ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థిని ప్రతిష్టాత్మక బాసర ట్రిపుల్ ఐటీకి ఎంపికైంది. సోమవారం వెలువడిన ఫలితాల్లో మునుగోటి కీర్తన సీటు సాధించినట్లు ప్రధానోపాధ్యాయులు రేల విక్రమ్ రెడ్డి తెలిపారు. కీర్తన పదోతరగతిలో 9.7 జీపీఏతో మండలంలోనే ప్రథమ స్థానంలో నిలిచిందన్నారు. కూసుమంచి ఉన్నత పాఠశాల విద్యార్థులు గత నాలుగు సంవత్సరాలుగా అత్యున్నత ప్రతిభ చూపుతూ ట్రీపుల్ ఐటీ, సీవోయి లాంటి సంస్థల్లోకి అడుగు పెడుతున్నారన్నారు. పాఠశాలలో నాణ్యమైన విద్య అందుతుండటంతో ప్రతి సంవత్సరం 400 పైబడి అడ్మిషన్లు జరుగుతున్నాయన్నారు. ఈ విద్యా సంవత్సరం ఇప్పటికే 320 అడ్మిషన్లు వచ్చాయని తెలిపారు. దాతల సహకారం, ప్రజాప్రతినిధులు, ఎస్ఎంసీ సభ్యుల ప్రోత్సాహం, ప్రజల భాగస్వామ్యం ఇలా అందరికి సమిష్టి కృషితోనే సాధ్యమైందన్నారు. కీర్తనకు సీటు రావడం పట్ల తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థిని పాఠశాల యాజమాన్య కమిటీ చైర్ పర్సన్ ఎస్కే మైమునా, సర్పంచ్ చెన్నా మోహన్, ఎంపీటీసీ మాదాసు ఉపేందర్ ఉపాధ్యాయులు అభినందించారు. విద్యార్థిని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.

## ఘనంగాఆషాడ పౌర్ణమి మహోత్సవం(దమ్మ చక్ర పరివర్తన)

**(నేలకొండపల్లి-విజయం న్యూస్)**



నేలకొండపల్లి స్తానిక బోధ క్షేత్రములో భుద్ధిష్ట్ సొసైటిఅఫ్ ఇండియా వారి అద్వర్యంలో గురుపౌర్ణమి మహోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిధిగా సిద్దారక్కిత బన్తేగారు విచేసి కార్యక్రమాన్ని ప్రారంబించారు. ఈ మహోత్సవమును పురస్కరించుకొని వారు మాట్లాడుతూ, బిక్షువులకు బుద్ధ బాగావనుడు సారనాద్‌లోని జింకల వనములో మొట్ట మొదటి ధర్మ ఉపదేశం చేసిన రోజు గురు పౌర్ణమీ లేదా బౌద్ధ పరివర్తన రోజుగా దీనిని పరిగనిస్తారని, ఎంతోప్రశస్తము కలిగిన ఈ రోజును ప్రపంచాములోని అన్ని బౌద క్షేతములలో జరుపుకుంటారాని బుద్ధుడు ప్రవచించిన పంచాశీలాలను, అష్టాంగ మార్గములను అనుసరించినట్లయితే మనుషులు సంతోషకరమైన జీవితాన్నిగడుపుతారు. బౌద్ధం గొప్పగా విరాజిల్లిన ఈ మహోన్నత ప్రదేశములో జన్మించుట మన అద్రుష్టం అని ఎంతో ప్రాచీనమయిన క్షేత్రంలో మీ పూర్వికులు కూడా బౌద్ధ ధర్మాన్ని ఆచరించినవారైవుంటారని మీరు కూడా ఈ బౌద్ధ మార్గంలోకి రావాలని పంచశీలాలను అవలంభించి బౌద్ధ ఔన్నత్యమును చాటిచెప్పాలని, సర్వ ప్రాణులతో మైత్రి భావం కలిగి వుండాలని అవి బౌద్ధ అంశాలని తెలియచేశారు. తదనంతరం బౌద్ధక్షేత్రంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమములో గ్రీన్ వే సొసైటీ అధ్యక్షులు డి.రవికుమార్, బౌద్ధ కమిటి సభ్యులు పగిడికత్తుల.ఈధయ్య, పగిడికత్తుల నాగరాజు, ఉపాసకులు గుండేపోగు శ్రీకాంత్, మదాసు వెంకన్న, పగిడికత్తుల రమేష్, పగిడికత్తుల లక్ష్మణ్, సైదులు, క్రాంతి, నూకల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## సీడ్ కం ఫర్టి డ్రిల్ ద్వారా విత్తనాలు విత్తిన రైతు

### పరిశీలించిన ఏవో వాణి

**(కూసుమంచి-విజయంన్యూస్)**



కూసుమంచి మండలంలోని కేశవాపురం గ్రామంలో కట్ట అనిల్ అనే రైతు వ్యవసాయ క్షేత్రంలో సీడ్ కం ఫర్టి డ్రిల్ ద్వారా 8 ఎకరాలలో నేరుగా విత్తేటటువంటి వరిసాగు విధానాన్ని మండల వ్యవసాయ అధికారి రామడుగు వాణి సందర్శించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో వరి నారు పోసుకొని రైతులందరూ ఈ విధానాన్ని అవలంబించడం శ్రేయస్కరమని సూచించారు ఈ విధానం ద్వారా నారు పెంచే పని లేనందున పంటకాలం 20 రోజులు ముందుకు వస్తుందని నాటు పెట్టి పని లేనందున కూలీల కొరతను అధిగమించవచ్చుని, అంతేకాకుండా పెట్టుబడిలో ఎకరానికి రూ.7,000 నుండి రూ.8000 వరకు తగ్గించుకోవచ్చని తెలియజేశారు. కావున మిగిలిన రైతులందరూ ఈ విధానాన్ని అవలంబించి పెట్టుబడి ఖర్చు తగ్గించుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి రవీందర్ మరియు రైతులు పాల్గొన్నారు.



## వర్షాల కోసం గ్రామదేవతలకు పూజలు

ఏన్కూరు జులై 3 (విజయం న్యూస్) మండల పరిధిలోని రాయమాదారం గ్రామంలో వర్షాల కోసం సోమవారం గ్రామస్థులు పూజలు చేశారు. గ్రామ దేవతలకు జలాభిషేకలు చేశారు. వర్షాలు లేక పత్తి విత్తనాలు మొలకెత్తక రైతులు ఆందోళన చెందుతున్నారు. వర్షాలు కురవాలని పంటలు పండాలని గ్రామ దేవతలను వేడుకున్నారు.

# దేవాలయాల నిర్మాణాల కోసం ఎమ్మెల్యే వితరణ



(కూసుమంచి-విజయంన్యూస్)
పాలేరు నియోజకవర్గంలోని నాలుగు మండలాలకు నూతనంగా నిర్మాణం చేస్తున్న దేవాలయాలకు పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి ఆర్థిక చేయూతనందించారు. కూసుమంచి మండలంలోని గైగోళ్ళపల్లి,సంధ్య తండా,హత్యా తండా గ్రామ ప్రజల కోరిక మేరకు దేవాలయాల నిర్మాణం కొరకు రూ.7,00,000 లక్షల రూపాయలను విరాళంగా ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి ఆలయ నిర్మాణ కర్తలకు అందజేశారు. అలాగే కూసుమంచి మండలం గైగోళ్ళపల్లి రామాలయానికి రూ.2 లక్షలు, సంధ్య తండా రామాలయానికి రూ.2 లక్షలు, హత్యా తండా ఆంజనేయ స్వామి దేవాలయానికి రూ.3 లక్షలను విరాళంగా ఆయా ఆలయ నిర్మాణ కమిటీ వారికి,ఆయా గ్రామాలకు వెళ్లి అందించారు. అలాగే గైగోళ్ళపల్లి గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న దారెల్లి గురుమూర్తిని పరామర్శించి,వారి ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు.వారి కుమారునికి మధ్యాహ్న భోజన చేయుట కొరకు ప్లేట్ ఇచ్చారు. కూసుమంచి మండలంలోని పలు గ్రామాల్లో చర్చీ,మసీద్,కుల ఆరాధ్య దేవాలయాల నిర్మాణం కొరకు రూ.13,00,000 లక్షల రూపాయలను విరాళంగా ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి అందజేశారు. కూసుమంచి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కూసుమంచి మండలంకు సంబంధించిన పలు గ్రామాల ప్రజల కోరిక మేరకు ఇచ్చిన మాట ప్రకారం జీళ్లచెర్వు కంఠమహేశ్వర స్వామి దేవాలయంకు రూ.3 లక్షలు, కూసుమంచి బైబిల్ మీషన్ చర్చ్ రూ.3 లక్షలు, గంగబంధ తండా బొడ్రాయికి రూ.4 లక్షలు, జుజ్జుల్ రావుపేట మసీద్ రూ.1లక్ష, కూసుమంచి ఎస్సీ శ్మశానవాటిక రూ.2 లక్షలు మొత్తం రూ.13,00,000 విరాళంగా ఆయా ఆలయ నిర్మాణ కమిటీ వారికి అందజేశారు. కూసుమంచి మండలం పాలేరు గ్రామ ముస్లిం సోదరులు కోరిక మేరకు పీరీల కోటం నిర్మాణానికి రూ.2 లక్షల రూపాయలను విరాళంగా క్యాంప్ కార్యాలయం నందు అందించారు.

## - నేలకొండపల్లిలో

నేలకొండపల్లి మండలంలోని పలు గ్రామాల్లో చర్చీ,మసీద్,కుల ఆరాధ్య దేవాలయాల నిర్మాణం కొరకు రూ.14,50,000 లను పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి విరాళంగా అందించారు. నేలకొండపల్లి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నేలకొండపల్లి మండలంకు సంబంధించిన పలు గ్రామాల ప్రజల కోరిక మేరకు ఇచ్చిన మాట ప్రకారం అనసాగరం టెంట్ హౌస్ కోసం రూ.1,50,000, మంగాపురం తండా చర్చీ నిర్మాణానికి రూ.2 లక్షలు, బైరావునిపల్లి చర్చీ నిర్మాణం కోసంరూ.3 లక్షలు, కోరట్లగూడెం పీరీల కోటం కోసం రూ.2,50,000, నేలకొండపల్లి గౌడ సంగం కంఠమహేశ్వర స్వామి ఆలయ నిర్మాణం కోసం రూ.2,50,000, నేలకొండపల్లి రజక సంఘం మడేలయా స్వామి దేవాలయం నిర్మాణం కోసం రూ.2,00,000, నేలకొండపల్లి ఎస్సీబీసీ కాలని చర్చీ నిర్మాణం కోసం రూ.1 లక్ష, మొత్తం 14,50,000లను విరాళంగా ఆయా ఆలయ నిర్మాణ కమిటీ వారికి పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి అందజేశారు.

## - కల్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చెక్కులు పంపిణీ

పాలేరు నియోజకవర్గంలోని పలు మండలాలకు చెందిన కల్యాణ లక్ష్మి, షాదిముబారక్ చెక్కులను ఎమ్మెల్యే క్యాంఫ్ కార్యాలయంలో పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి సంబంధిత లబ్దిదారులకు అందజేశారు. నేలకొండపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నేలకొండపల్లి మండలంకు సంబంధించిన 30 మంది లబ్దిదారులకు రూ.8,92,500 విలువ గల సి.ఎం.ఆర్.ఎఫ్ చెక్కులను ఆయా లబ్దిదారులకు స్వయంగా ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి అందజేశారు. అలాగే కూసుమంచి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కూసుమంచి మండలంకు సంబంధించిన 52 మంది లబ్దిదారులకు రూ.20,26,500 విలువ గల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ఆయా లబ్దిదారులకు పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి స్వయంగా అందజేశారు.

## - ముత్యాలగూడెంలో సీసీ రోడ్ల శంకుస్థాపన

కూసుమంచి మండలంలోని ముత్యాలగూడెం గ్రామంలో రూ.10 లక్షలతో నూతనంగా నిర్మిస్తున్న సీసీ రోడ్ల నిర్మాణ పనులకు పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి శంకుస్థాపన చేశారు. అనంతరం ముత్యాలగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన 40 కుటుంబాలను బీఆర్ఎస్ పార్టీ కండువ కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చొరవ చూపాలి



## జిల్లా రెవెన్యూ అధికారి శిరీషా

ఖమ్మం జులై 03 (విజయం న్యూస్):
ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చొరవ చూపాలని జిల్లా రెవెన్యూ అధికారి శిరీష సంబంధిత శాఖల జిల్లా అధికారులకు సూచించారు. ఐడిఓసి సమావేశ మందిరం లో సోమవారం "గ్రీవెన్స్ డే"లో అర్జీదారులను నుండి పలు సమస్యలకు సంబంధించిన దరఖాస్తులను జిల్లా రెవెన్యూ అధికారి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి విద్యాచందనలు స్వీకరించి సంబంధిత శాఖల అధికారులకు తగు చర్య నిమిత్తం దరఖాస్తులను ఎండార్స్ చేశారు. ఖమ్మం నగరంకు చెందిన మెండె వెంకటేశ్వర్లు తనకు రఘునాధపాలెం మండ లం కోయచెలక రెవెన్యూ సర్వే నెం.193/అ/4 నందు 1.00 ఒక ఎకరం భూమి కలదని అట్టి భూమిలో కెజిబివి పాఠశాల రఘునా థపాలెం క్రీడా ప్రాంగణంకు కేటాయించినట్లు తెలుసుకొని తెలంగాణ హైకోర్టు, హైద్రాబాదు నందు రిట్‌పిటీషన్ వేయగా, వారు తీర్పు వెలువరించారని, అట్టి తీర్పు ప్రకారం మా భూమిని సర్వేచేయించి తమ భూమికి హద్దులు నిర్ణయించగలరని సమర్పించిన దరఖాస్తును తగు చర్య నిమత్తం సర్వేల్యాండ్ రికార్డ్స్ ఏ.డికి సూచించినారు. కూసుమంచి మండలం, నాయకన్ గూడెంకు చెందిన ఉల్లోజు వెంకటనారాయణ తాను ఎస్సీ కులమునకు చెందిన వాడనని, కూలీ చేసి జీవనం సాగించడం జరుగుచున్నదని తనకు ఎలాంటి ఇంటి స్థలం కాని, భూమి కాని లేదని తనకు దళితబంధు పథకం మంజూరు చేయగలరని సమర్పించిన దర ఖాస్తును, తగు చర్య నిమిత్తం ఎస్సీ కార్పో ఒషన్ ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్‌కు సూచించారు. ఖమ్మం నగరంకు చెందిన కె.నక్షత్రసాయిని తాను 7 వతరగతి చదువుచున్నానని, తనకు తల్లిదండ్రులు లేరని తనకు శ్రీనివాసనగర్ గుట్టల బజార్ సెయింట్‌జోసెప్ హైస్కూల్ నందు 1 నుండి 10 వ తరగతి వరకు ఉచిత అడ్మిషన్ లభించడం జరిగినదని, హాస్టల్ వసతి లేకపోవడం చేత ఇబ్బందులు ఎదుర్కోవడం జరుగుచున్నదని, తనకు గురుకుల పాఠశాలలో అడ్మిషన్ ఇప్పించగలరని సమర్పించిన దరఖాస్తును తగు చర్య నిమిత్తం జిల్లా సాంఘీక సంక్షేమ శాఖాధికారికి సూచించారు. సత్తుపల్లి మండలం, బేతుపల్లి గ్రామంకు చెందిన పోలెపాక అనిత తన కుమార్తె పోలేపాక లేఖనకు గురుకుల పాఠశాలలో 9వ తరగతిలో అడ్మిషన్ ఇప్పించగలరని సమర్పించిన దరఖాస్తును తగు చర్య నిమిత్తం ఆర్‌సిఓ ఎస్సీ వెల్ఫేర్ అధికారికి సూచించారు. అప్పగుర్తి ప్రభుత్వ జడ్పీఎస్ఎస్ హైస్కూల్ నందు 8 వ తరగతి చదువుతున్న టి.సంజీవని తనకు మహాత్మా జ్యోతిబాపూలే గురుకులంలో ఖాళీఉన్న చోట అడ్మిషన్ ఇప్పించగలరని సమర్పించిన దరఖాస్తును పరిశీలన చేసి తగు చర్య నిమిత్తం సూచించినారు. కొణిజర్ల మండలం మల్లుపల్లి గ్రామంకు చెందిన దరావత్ శ్రీను తాను 90 శాతం అంగవైకల్యం కలిగిన గిరిజనుడనని, తను సాగుచేసుకుంటున్న పోడు భూమికి పట్టా ఇప్పించగలరని సమర్పించిన దరఖాస్తును తగు చర్య నిమిత్తం కొణిజర్ల ఎంపిడిఓకు సూచించారు. ఖమ్మం రూరల్ మండలం ఏదులాపురం గ్రామంకు చెందిన చామకూరి గోవర్దన్ తన కుమార్తె చామకూరి కుస్మిత పుట్టుకతో మూగ, చెవుడు వైకల్యం ఉందని, వికలాంగులు పించను మంజూరు చేయగలరని సమర్పించిన దరఖాస్తును తగు చర్య నిమిత్తం జిల్లా గ్రామీణాభివృద్ధి డిసబుల్డ్ పెన్షన్ డిపిఎంకు సూచించారు. వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు తదితరులు "గ్రీవెన్స్‌డే"లో పాల్గొన్నారు.



# రాష్ట్రస్థాయి బ్యాడ్మింటన్‌కు ఎంపికైన ఎల్లంకి హస్నిత

## అభినందించిన ఎంపీపీ దొడ్డ, ఎంపీడీవో రవీందర్ రెడ్డి,ఎస్ఐ సురేష్

తల్లాడ జూలై 03 (విజయం న్యూస్)
ఖమ్మం జిల్లా, తల్లాడ మండలం, అన్నారుగూడెం గ్రామానికి చెందిన ఎల్లంకి హస్నిత ఖమ్మం జిల్లా సర్దార్ పటేల్ ఇండోర్ స్టేడియంలో జరిగిన జిల్లాస్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీలో అండర్ 13 సింగిల్స్ లోను, అండర్ 15 డబుల్స్ లోను మంచి నైపుణ్యం ప్రదర్శించి విన్నింగ్స్ ను కైవసం చేసుకున్నారు. అంతేకాకుండా అండర్ 13 సింగిల్స్ లో రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక అయినారు.విషయం తెలుసుకున్న ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు ఆమెను తన కార్యాలయానికి ఆహ్వానించి పుష్పగుచ్ఛం అందించి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఆయనతోపాటు ఎస్సై సురేష్,ఎంపీడీవో రవీంద్రారెడ్డి స్వీట్స్ తినిపించి శుభాకాంక్షలు తెలియజేశారు,ఈ సందర్భంగా వారు హస్నిత తల్లిదండ్రులను ప్రత్యేకంగా అభినందించారు. హస్నిత ఫస్ట్ క్లాస్ నుండి సిక్స్త్ క్లాస్ వరకు కేంద్రీయ విద్యాలయం బొల్లారంలో విద్యన భ్యసించారు, చదువుతోపాటు మంచి క్రీడా సామర్థ్యం కలిగిన విద్యార్థినిగా గుర్తించి పాఠశాలలో మంచి సహకారం ఉపాధ్యాయులు అందించారు. రాష్ట్రస్థాయి లో ఎంపికైన సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు ఆమెను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు,ఎస్సై సురేష్,ఎంపీడీవో రవీంద్రారెడ్డ, వీరమోహన రెడ్డి, కోటిరెడ్డి, జి.వి.ఆర్,రఘు శ్రీనివాసరావు తదితరులు పాల్గొని హస్నితకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# పోడు గోస తీర్చిన సీఎం కేసీఆర్

## గిరిజనుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

## పోడు భూమి పట్టాలు పంపిణీ చేసిన వైరా ఎమ్మెల్యే రాములు నాయక్

**ఏన్కూరు జులై 3 (విజయం న్యూస్)**



గిరిజనుల పోడు తీర్చిన ఏకైక ముఖ్యమంత్రి కెసిఆర్ వైరా నియోజక వర్గ శాసనసభ్యులు లావుడ్యా రాములు నాయక్ పేర్కొన్నారు. సోమవారం స్థానిక రైతు వేదికలో పోడు రైతులకు పోడు భూమి పట్టాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు ఎంతో కాలంగా కష్ట నష్టాలతో చేసుకున్న పోడు వ్యవసాయ భూమిని చట్టపరం చేసి వారికి భూమి పట్టాలు అందించి, రైతుల ముఖంలో చిరునవ్వును బహుమతిగా స్వీకరించిన మన ప్రియతమ ముఖ్యమంత్రి వర్యులు కల్వకుంట్ల చంద్రశేఖరరావు ప్రతి ఒక్కరి తరుపున హృదయ పూర్వకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. తెలంగాణ ప్రభుత్వం రైతు ప్రభుత్వమని, రైతుల కొరకు ప్రత్యేకమైన పథకాలు అందించిన ఘనత ఒక్క మన తెలంగాణ రాష్ట్రానికే ఉందని తెలిపారు. ప్రజల కోసం అనుక్షణం ఆలోచించే వ్యక్తి, అడగకుండానే రాష్టానికి ఏం అవసరం ఉందో అని ముందు చూపుతో ఆలోచన చేసే వ్యక్తి ఒక్క కేసీఆర్ మాత్రమే అని అన్నారు. అటువంటి మహా నాయకుడుని మరోసారి ఆశీర్వదించాలని కోరారు. పోడు భూమి పట్టాల పంపిణీ అనంతరం రైతులు ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్ర పటానికి పాలాభిషేకం చేసి, హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఆరెం వరలక్ష్మి, జడ్పిటిసి బాదావత్ బుజ్జి, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బానోతు సురేష్ నాయక్, ఎంపీడీవో బయ్యారపు అశోక్, వివిధ గ్రామాల సర్పంచులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ కార్మికుల సమ్మె నోటీస్

**మణుగూరు జులై 3 (విజయం న్యూస్)**



రాష్ట్రవ్యాప్తంగా 12,769 గ్రామపంచాయతీలలో పనిచేస్తున్న 50 వేల మంది సిబ్బందిని పర్మినెంట్ చేయాలని, జీతాలు పెంచాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, తదితర డిమాండ్ల సాధన కోసం ఈ నెల 6వ తేదీ నుండి నిర్వహించనున్న నిరవధిక సమ్మెను జయప్రదం చేయాలని ఐఎఫ్ టి యు ,సిఐటియు నాయకులు ఎండి గౌస్, రంగా తదితరులు గ్రామపంచాయతీ కార్మికులను కోరారు. సోమవారం రాష్ట్ర జేఏసీ పిలుపులో భాగంగా మణుగూరు ఎంపీడీవో కార్యాలయంలో సమ్మె నోటీసును అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పిఆర్సి లో నిర్ణయించిన మినిమం బేసిక్ ను వేతనంగా చెల్లించాలని అప్పటివరకు జీవో నెంబర్ 60 ప్రకారం స్వీపర్లకు రూ.15,600, బిల్ కలెక్టర్లు, కారోబార్లకు రూ.19500 వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ సిబ్బంది వేతనాల కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక గ్రాంటు కేటాయించి దాని నుండే వేతనాలు చెల్లించాలని, 2011 జనాభా ప్రాతిపదికన కాకుండా అవసర ప్రాతిపదికన పెరుగుతున్న జనాభా కనుగుణంగా కార్మికుల సంఖ్యను పెంచాలని,నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పెండింగ్ వేతనాలతో పాటు ప్రతినెల రెగ్యులర్గా వేతనాలు చెల్లించాలని, జీవో నెంబర్ 51ను సవరించి,మల్టీ పర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలని,వివిధ కేటగిరీలన్నింటినీ కొనసాగించాలని కోరారు. అదేవిధంగా కారోబార్, బిల్ కలెక్టర్లకు స్పెషల్ స్టేటస్ కల్పించి వారికి పంచాయతీ అసిస్టెంట్గా నామకరణం చేయాలని అన్నారు. ప్రతి వర్కర్ కు ఇన్సూరెన్స్ ఐదు లక్షల రూపాయలు అమలుపరిచి ప్రమాద బీమా గా పది లక్షలు ఇవ్వాలని, దహన సంస్కారాలకు 30,000 ఇవ్వాలని వయసు మీరిందనే సాకుతో కార్మికులను మారిస్తే ఆ కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించి రిటైర్మెంట్ బెనిఫిట్గా 5 లక్షలు ఇవ్వాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఏడాదికి 3 జతల యూనిఫామ్, చెప్పులు, సబ్బులు, నూనెలు ఇవ్వాలని, వారికి నగదు రూపంలో అలవెన్సులు చెల్లించాలని, పిఎఫ్, ఈఎస్ఐ ప్రమాద బీమా సౌకర్యం కల్పించి, 8 గంటల పని దినం, ఆదివారం పండుగ సెలవులు, జాతీయ, అంతర్జాతీయ సెలవు దినాలను అమలు చేయాలని కోరారు. కార్మికులపై రాజకీయ నాయకుల వేధింపులు, అక్రమ తొలగింపులు ఆపాలని, కార్మికులకు సంబంధించిన అంశాలలో ప్రజాప్రతినిధుల, కుటుంబ సభ్యుల జోక్యాన్ని అరికట్టి అలా జోక్యం చేసుకున్న వారిపై తగిన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ వెంకటేశ్వర్లు, శంకర్, వీరన్న, పి వెంకటేశ్వర్లు ,రమేష్, కుంజ. వీరభద్రం, జుమ్మా వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# సమాజ సేవకుడికి సముచిత స్థానం

## సేవా రత్న అవార్డు అందుకున్న గోనెల నాని

**బూర్గంపహాడ్, జులై 03(విజయం న్యూస్)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం కేంద్రానికి చెందిన గోనెల నాని నిత్యం ప్రజల్లో మమేకమవుతూ నియోజకవర్గ స్థాయిలో ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న మండల మండల యువజన అధ్యక్షుడు, బీఆర్ఎస్ నాయకుడు గోనెల నాని సేవా రత్న అవార్డు అందుకున్నారు. బూర్గంపహాడ్ మండల కేంద్రంలో ఉంటున్న యువజన నాయకుడు గోనెల నాని తన సేవా కార్యక్రమాలు గుర్తించిన రాష్ట్ర ముదిరాజ్ సంఘం. ముదిరాజ్ చైతన్య వేదిక అధ్యక్షులు శివ ముదిరాజ్ రమేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో "పండగ సాయన్న సేవ రత్న" "అవార్డు ఇచ్చే సత్కరించడం జరిగింది.. గోదావరి వరదల సమయంలో నాని చేసిన సేవలకు దేశవ్యాప్తంగా మన్ననలు వచ్చిన విషయం తెలుసుకున్న ముదిరాజ్ సంఘం వారు హైదరాబాదులోని సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గోనెల నానికి సేవారత్న అవార్డు ఇచ్చి సత్కరించారు.నాని ఎందరో వ్యక్తులకు తాను స్వయంగా రక్తదానం చేయడమే కాకుండా తన మిత్ర బృందంతో కూడా వందల మందికి రక్తదానం చేపించి మానవత్వాన్ని చాటుకున్నారు. కరోనా కష్టకాలంలో ఎందరో అభాగ్యులు, నిరాశ్రయులకు అన్నదానం చేయడమే కాకుండా మండలంలో చాలా కుటుంబాలకు నిత్యవసర సరుకులు పంపిణీ చేసిన సమాజ సేవకుడు.తాను నియోజకవర్గ లో చేసిన విశేష సేవలను గుర్తించి సేవా రత్న అవార్డు అందజేయడం జరిగిందని నిర్వాహకులు తెలిపారు.








## ఆరికాయలపాడులో సిసి రోడ్లకు శంకుస్థాపన

**ఏన్కూరు జులై 3 (విజయం న్యూస్):**

మండల పరిధిలోని ఆరికాయలపాడు గ్రామంలో బొడ్రాయి సెంటర్ గంజి నరసింహారావు ఇంటి నుండి చిలువేరు సుబ్బారావు ఇంటి వరకు 5 లక్షల రూపాయల సిసి రోడ్డును ఉదరపు అప్పారావు ఇంటి నుండి గోనే రవీందర్ రెడ్డి ఇంటి వరకు 5 లక్షల రూపాయల సిసి రోడ్లు మొత్తం 10 లక్షల రోడ్లను గ్రామ సర్పంచ్ దుద్దిరాల ముత్తమ్మ , ఉప సర్పంచ్ గుడ్ల వెంకటేశ్వరావు సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు బట్టు హనుమంతు రెడ్డి, పొరల నాగేశ్వరరావు, విజయ, చేతుల సాయమ్మ, కో ఆప్షన్ నెంబర్ రేళ్ళ సుబ్బయ్య, గ్రామ పెద్దలు మందడపు కృష్ణయ్య, మందడపు నరసయ్య, దొడ్డపనేని లక్ష్మయ్య, కూరపాటి నరసింహారావు, ఉదరపు నాగేశ్వరరావు, సిలువేరు సుబ్బారావు, రామారావు, చేతుల వెంకన్న, గాలి వెంకటేశ్వర్లు, మేటికల నారాయణ, కాసిమల్ల వినోద్, దుంపల చిన్నప్ప, కోట సురేష్ తదితరులు పాల్గొన్నారు.



## ఏన్కూరులో ఘనంగా గురు పౌర్ణమి వేడుకలు

**ఏన్కూరు జులై 3 (విజయం న్యూస్):**

గురు పౌర్ణమి వేడుకలను సోమవారం సాయిబాబా ఆలయంలో భక్తులు ఘనంగా నిర్వహించారు.. శ్రీ షిరిడి సాయిబాబా ఆలయంలో ఉదయం గం.6:00 గంటలకు సుప్రభాతం సేవ,కా గడ హారతి గం.7:20 నిమిషాల కు మందిరాన్ని శుద్ధిచేసి శ్రీ వి ఘ్నేశ్వర స్వామి పూజతో ప్రారం భమై గం.8:00ల నుండి గం.9: 00.గంటల వరకు శ్రీ సాయి బా బాకు వేద పండితులు పంచా మృత అభిషేకాలు పాలాభిషే కం,నెయ్యాభిషేకం,తేనాభిషే కం,పెరుగు అభిషేకం,చక్కెరా భిషేకం తో పాటు వివిధ రకాల పండ్ల రసాలతో,సుగంధి ద్రవ్యా లతో బాబాకు భక్తుల సమక్షం లో అభిషేకాలు నిర్వహించారు. శ్రీ సాయిబాబాకు ప్రత్యేకంగా వి శేష అలంకరణ,వివిధ రకాల పూలతో తయారు చేసిన గజ మాలతో అలంకరించారు.భక్తు లచే సామూహిక పూజా కార్య క్రమాలు నిర్వహించారు...ఈ కార్యక్రమంలో ఆవుల నరసయ్య, ముదిగొండ నాగేశ్వరరావు, నారాయణదాసు నరసింహారావు, చిత్తారు బాబురావు, వై వి వరలక్ష్మి, ధనియాకుల మానస, రామకృష్ణ భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు



## హకీంపేట స్పోర్ట్స్ ప్రవేశాలకు పోటీలు

**ఏన్కూరు జులై 3(విజయం న్యూస్):**

ఏన్కూరులో మంగళవారం హాకీంపేట స్పోర్ట్స్ ప్రవేశాల కోసం మండలస్థాయి పోటీలను నిర్వహించారు. ఈ పోటీలను ఎంఈఓ జయరాజు, గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసరెడ్డి, హైస్కూల్ హెచ్ఎం శైలా ప్రారంభించారు. 4, 5 తరగతి చదువుతున్న 52 మంది బాలురు, 36 మంది బాలికలు ఈ పోటీల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పిడి చిన్నబాబు, వ్యాయామ ఉపాధ్యాయులు రమేష్, శ్రీరాములు, శోభన్, లక్ష్మణ్, రామారావు, వీరన్న, ప్రసాద్, ఓం ఆదిత్య గాయత్రి పాఠశాల ప్రిన్సిపాల్ దాసరి రమేష్ పాల్గొన్నారు.

# పాదయాత్ర "బంధం"



**- విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు: భట్టి**

పీపుల్స్ మార్చ్ పాదయాత్ర తో పాటు ఖమ్మంలో నిర్వహించిన జనగర్జన బహిరంగ సభను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి సీఎల్పీ నేత భట్టి విక్రమార్క కృతజ్ఞతలు తెలిపారు. మార్చి 16న ఆదిలాబాద్ జిల్లా బోథ్ నియోజకవర్గం, పిప్పిరి గ్రామం నుంచి ప్రారంభమై జులై 02న ఖమ్మం వరకు సాగిన 109 రోజుల పాదయాత్రలో పాల్గొన్న ప్రజలకు సహకరించిన ఏఐసీసీ, పీసీసీ, డిసిసి, బ్లాక్, మండల, గ్రామ శాఖ నాయకులకు, పార్టీ అనుబంధ సంఘాల శ్రేణులకు, సంఘీభావం తెలిపిన సామాజికవేత్తలు, ఇతర రాజకీయ పార్టీల నాయకులు, యువజన సంఘాల సభ్యులకు, విస్తృతంగా మీడియా కవరేజ్ చేసిన జర్నలిస్టు మిత్రులందరికీ పేరు పేరునా కృతజ్ఞతలు చెప్పారు. ప్రభుత్వం ఎన్ని అడ్డంకులు సృష్టించిన వాటన్నిటిని అధిగమించి ఎదురొడ్డి పాదయాత్ర ముగింపు సందర్భంగా ఖమ్మంలో ఆదివారం నిర్వహించిన తెలంగాణ జన గర్జన సభకు



విచ్చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

**ఖమ్మం క్యాంపు కార్యాలయానికి చేరుకున్న భట్టి విక్రమార్క క్యాంప్ ఆఫీస్ వద్ద కార్యకర్తల సంబరాలు**

సీఎల్పీ నేత భట్టి విక్రమార్క పీపుల్స్ మార్చ్ పాదయాత్ర చేపట్టి విజయవంతంగా పూర్తి చేసుకుని సోమవారం సాయంత్రం ఖమ్మం ప్రజాభవన్ క్యాంప్ కార్యాలయానికి చేరుకున్న సందర్భంగా కార్యకర్తలు, కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున ఘనంగా స్వాగతం పలికారు. 109 రోజులపాటు తెలంగాణ రాష్ట్రాన్ని పాదయాత్ర ద్వారా భట్టి చుట్టు ముట్టేశారు. పాదయాత్ర ముగింపు సందర్భంగా ఆదివారం ఖమ్మం శివారులో నిర్వహించిన తెలంగాణ గర్జన సభకు ముఖ్యఅతిథి హాజరైన రాహుల్ గాంధీ తిరుగు ప్రయాణంలో ఢిల్లీకి వెళ్తున్న క్రమంలో ఆయనతో పాటు విజయవాడ గన్నవరం ఎయిర్పోర్ట్ కు భట్టి వెళ్లారు. రాహుల్ గాంధీకి వీడుకోలు పలికిన అనంతరం విజయవాడలోనే బస చేసి సోమవారం ఉదయం విజయవాడ కనకదుర్గ దేవాలయంలో అమ్మవారిని దర్శించుకుని సాయంత్రం ఖమ్మం కు చేరుకున్నారు. క్యాంపు కార్యాలయానికి చేరుకున్న భట్టి విక్రమార్కకు ఆయన సతీమణి మల్లు నందిని విక్రమార్క హిందూ సాంప్రదాయ పద్ధతిలో హారతులు పట్టి ఇంట్లోకి స్వాగతించారు. పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున బాణాసంచా కాల్చి హర్షం వ్యక్తం చేశారు.

(మొదటిపేజీ తరువాయి..)

కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వారి యోగక్షేమాలను అడిగి కష్టసుఖాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పలువురు 109 రోజుల పాటు జరిగిన పాదయాత్రలో ఎదురైన అనుభవాలు వారు పొందిన స్ఫూర్తి, జ్ఞాపకాలను ఈ సందర్భంగా పంచుకున్నారు. ఎండకు ఎండుతూ వానకు తడుస్తూ ఆరోగ్యం క్షీణించిన లెక్కచేయకుండా చేసిన పాదయాత్రలో ఆయా గ్రామాల్లో ప్రజలను కదిలించిన సన్నివేశాలను ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ సందర్భంగా క్షేత్రస్థాయి సిబ్బందిని భట్టి విక్రమార్క దుశ్శాలువా కప్పి సత్కరించారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గాలి బాలాజీ ఆత్మీయ సమావేశంలో భట్టి దంపతులను పోచంపల్లి పట్టు శాలువాను కప్పి సత్కారం చేసి శు భాకాంక్షలు చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరావు, ఖమ్మం డిసిసి అధ్యక్షులు పువ్వాల దుర్గాప్రసాద్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు నరసింహారెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వేమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, పాదయాత్ర కన్వీనర్ బుల్లెట్ బాబు, ఓయూ జెఏసి రాష్ట్ర అధ్యక్షులు లోకేష్ కుమార్ యాదవ్, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ రవిబాబు, ఖమ్మం ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం, పాదయాత్రికులు కల్తీ వెంకట్, డి రాజీవ్ గాంధీ, వేణు, అంజన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# నిర్బంధాల నడుమా ఉప్పొంగిన ప్రజాభిమానం

**ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు**

**నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావేద్**

(మొదటిపేజీ తరువాయి..)

ఈ మేరకు సోమవారం పత్రికా ప్రకటన విడుదల చేశారు. ప్రభుత్వం, పోలీసులు అధికారులు ప్రజలను రాకుండా చేయాలని ఎన్ని ఇబ్బందులు పెట్టినా తెలంగాణ జన గర్జన సభ అత్యంత విజయవంతం అయిందని పేర్కొన్నారు.ఈ సభ విజయవంతం కావడంలో సజకరించిన మీడియా, పాత్రికేయ మిత్రులు ఖమ్మం నగర కాంగ్రెస్ కమిటీ తరఫున ప్రత్యేక ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలిపారు.జన గర్జన సభకు బస్సులు, కార్లు, ఇతర వాహనాలు రాకుండా ప్రభుత్వం, పోలీసులు చేసిన కుటిల యత్నాలు తిప్పికొట్టి సభ విజయవంతం కావడానికి కృషి చేసిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకూ కృతజ్ఞతలు తెలిపారు. అధికారం ఎవరికి ఎప్పటికి శాశ్వతం కాదు అనే విషయాన్ని ప్రభుత్వం గుర్తించాలని మాకు అధికారం కొత్త కాదు మేము అధికారాన్ని ప్రజల కోసం, ప్రజా శ్రేయస్సు కోసం మాత్రమే ఉపయోగించామని తెలిపారు. బీఆర్ఎస్ లానే కాంగ్రెస్ కూడా నిర్బంధాలు చేసి ఉంటే అధికార హహంతో ఉన్నా నేతలు చిప్ప కూడు గతి పట్టేదని అన్నారు. కాంగ్రెస్ సిద్ధాంతాలు నచ్చి కాంగ్రెస్ లోకి భారీగా చేరికలు జరిగాయని అన్నారు. మేము ప్రజాస్వామ్యానికి, రాజ్యంగాన్ని అనుసరించి పాలన సాగించాము. మీలాగా బస్సులు ఆపడం, సభకు వచ్చేవారికి నీళ్లు కూడా అందకూడదు అని వాటర్ ప్లాంట్ ను బలవంతంగా మోసి వేసేలా ఒత్తిడి చేయడం మీ కురచ మనస్తవత్వానికి ప్రతీక అని తెలిపారు.

# తాడువాయి కొట్ర కేసును ఎత్తివేయాలి

**పిఓడబ్ల్యు జిల్లా నాయకురాలు కే కల్పన**

(కూసుమంచి-విజయం న్యూస్)

కూసుమంచి మండలం జుజ్జులరావుపేట గ్రామంలో ఉప చట్టాన్ని రద్దు చేయాలని, తాడువాయి కుట్ర కేసును ఎత్తివేయాలని సోమవారం ప్రగతిశీల మహిళా సంఘం పి ఓ డబ్ల్యు ఆధ్వర్యంలో గోడ పత్రికను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా పి ఓ డబ్ల్యు జిల్లా నాయకురాలు కే కల్పన మాట్లాడుతూ పి ఓ డబ్ల్యు జాతీయ కన్వీనర్ కామ్రేడ్ సంధ్యక్క తదితర 152 మేధావుల పైన సీఎం కేసీఆర్, తాడువాయి పోలీసులు కుట్రపల్లి మావోయిస్టు పార్టీకి అనుబంధం ఉండే ప్రజా సంఘాల్లో పనిచేస్తున్నారని, వీరంతా రాజ్ ద్రోహానికి పాల్పడుతున్నారని పేరిట రాసి తరం కుట్ర కేసు నమోదు చేసి ప్రశ్నించే గొంతుకల పైన ఉక్కు పాదం మోపాలని ప్రభుత్వం కుట్ర పన్నిందని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ స్వరాష్ట్ర ఉద్యమంలో ముందుండి పోరాడిన కామ్రేడ్ సంధ్యక్క తదితర మేధావులు కెసిఆర్ కి కనపడలేదా అని ప్రశ్నించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం,కేంద్ర ప్రభుత్వం ఉప చట్టాన్ని రద్దు చేయాలని, తాడువాయి కొట్ర కేసును ఎత్తివేయాలని డిమాండ్ చేశారు.




రాజా ద్రోహం లాంటి కేసులను ఎత్తివేయకుంటే రాబోవు రోజుల్లో ప్రజలు, ప్రజాస్వామికవాదులు, మేధావుల నీ కలుపుకొని ప్రజా ఉద్యమాలు ఉధృతం చేయాల్సి వస్తుందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ కూసుపంచి మండల కార్యదర్శి కే సురేష్, నాయకులు దాట్ల నాగేశ్వరరావు, నరసయ్య, పి ఓ డబ్ల్యు నాయకురాలు పడిశాల మనమ్మ, శ్రీలత, సుక్కమ్మ, ఉమా, భారతి, ప్రవళిక, శిరీష, ఇందుతదితరులు పాల్గొన్నారు.